క్లుప్తంగా

మండపాల్లో లడ్డూ వేలం



గోపాలరావుపల్లెలో లడ్డూ దక్కించుకున్న పంచాయతీ కార్యదర్శి

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి లడ్డూ వేలంపాట నిర్వహించారు. గోపాలరావుపల్లెలో రూ.18 వేలకు పంచాయతీ కార్యదర్శి గంగాధర వేణు, బెంద్రంపల్లిలో రూ.20 వేలకు అల్లంకొండ అంజిరెడ్డి, బస్వాపూర్ అంబేడ్కర్ యూత్ లడ్డూను రూ.18 వేలకు బింగి రాజు, ఈగల్స్ యూత్ లడ్డూను రూ.16,021 కు సుల్తాన్ శ్రీను దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఒక్క ఓటుతో విజయం



కార్యవర్గ సభ్యులకు సన్మానం

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని నేవూరి రెడ్డి(మాలీస్ పటేండ్ల) సంక్షేమ సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. సంఘ భవనంలో జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి నవజీవన్ రెడ్డిపై ఒక్క ఓటుతో మల్లారపు రాజేందర్‌రెడ్డి గెలుపొందాడు. ఉపాధ్యక్షులుగా నవజీవన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నేవూరి గోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా నేవూరి వెంకట నర్సింహారెడ్డి, కోశాధికారిగా నేవూరి మహేందర్‌రెడ్డి, సలహాదారులుగా ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నేవూరి సురేందర్‌రెడ్డి, సభ్యులుగా ముద్దం బాల్‌రెడ్డి, నేవూరి జితేందర్‌రెడ్డి, దుబ్బ ఎల్లారెడ్డి, నేవూరి బాల్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

తంగళ్లపల్లి: యువత రాజకీయాల్లోకి రావాలని కోరుతూ «రాజకీయాల్లో యువత పాత్ర» పేరుతో మండల కేంద్రంలోని రాజా ప్రఫుల్లా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో యువత పోటీచేసి గెలుపొందాలన్నారు. పలు పార్టీలకు చెందిన యూత్ నాయకులు మునిగెల రాజు, చుక్క రాజశేఖర్, కట్ట రవికుమార్ చారి, చెన్నమనేని ప్రశాంత్, కోల ఆంజనేయులు, కాసుగంటి రాజు రావు, ఎల్లం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రాజన్న స్వాగత ద్వారం



వేములవాడ: వేములవాడ రాజన్న భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన భీమేశ్వరాలయం వీధిలో ఉన్న భారీ స్వాగత ద్వారం భారీ విగ్రహాల వల్ల దెబ్బతిందని ఆ కాలనీవాసులు శుక్రవారం తెలిపారు. దీంతోపాటు అదే రోడ్డులో వైర్లు, కేబుళ్లు తెగి కిందపడిపోయాయన్నారు. ఆలయ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

యూరియా కొరత తీర్చాలి

ఇల్లంతకుంట: యూరియా కొరత తీర్చాలని మండలకేంద్రంలోని వాయుపుత్ర యూత్ క్లబ్ వినాయకుడికి శుక్రవారం వినతిపత్రం అందించారు. గణపతి బొప్పా మోరియా యూరియా కొరత తీర్చాలయ్య అంటూ నినాదాలు చేశారు. యూరియా కొరతపై ఎమ్మెల్యే దృష్టిసారించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు రాగటి రమేశ్, ఎండీ సాదుల్, అనిల్, మహేశ్, తిరుపతిరెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో గ్రామానికి 450 బస్తాలు రాగా ఐక్య సంఘం నిర్వాహకులు పోలీస్ బందోబస్తు మధ్య రైతులకు పంపిణీ చేశారు.

యూరియా కోసం బారులు

ఇల్లంతకుంట: యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. మండలకేంద్రంలోని సాయి జ్యోతి మహిళా సంఘం యూరియా పంపిణీ కేంద్రం వద్ద శుక్రవారం రైతులు బారులుతీరారు. మహిళా సంఘం, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో ఒక్కరోజు 2,800 బస్తాల యూరియా పంపిణీ చేశామని, 650 టోకెన్లు జారీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి సురేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారి సురేశ్ రెడ్డి, ఎస్సై అశోక్ మహిళా సంఘం అధ్యక్షురాలు జెట్టి వినోద, సభ్యులు ఉన్నారు.

నలుగురిపై కేసు

వీర్నపల్లి: గణేశ్ నిమజ్జన వేడుకల్లో గురువారం రాత్రి నలుగురు యువకులు గొడవకు దిగడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేముల లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు. కంచర్లకు చెందిన గోగుల రామకృష్ణ, విజయ్, కొమిరె అరవింద్, సుభాష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బెల్టుషాపు నిర్వాహకుడిపై..

తంగళ్లపల్లి: మండలంలోని తాడూర్‌లో అక్రమంగా బెల్టుషాపు నిర్వహిస్తున్న అమరేందర్ అనే వ్యక్తిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు. రూ.7,700 మద్యం స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.









రోషన్స్.. జిగేల్

సిరిసిల్లటౌన్: నవరాత్రోత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన రోషన్లు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువులతో విద్యుత్ దీపాలు, భారీ సెట్టింగులతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. కైలాసగిరి పర్వతం, హిమాలయాలు, అరణ్యంలో గుహలు, పల్లె వాతావరణాన్ని తలపించే బొమ్మల కొలువులు చూపరులను ఆకట్టుకున్నాయి. విఘ్ననాథుడికి శనివారం నిమజ్జనం సందర్భంగా భక్తి ప్రపత్తులతో మండపాలను అలంకరించారు. మహారాష్ట్ర తరహాలో రోషన్లు జరుపడం సిరిసిల్లలో అనాదిగా వస్తున్న ఆచారం కావడంతో నిర్వాహకులు రోషన్లను నేత్రపర్వంగా నిర్వహించారు. ఇక అన్ని మండపాల్లో దీపాలంకరణ, దాండియా ఆటలు ఆకట్టుకున్నాయి. వినాయక రోషన్లను చూడటానికి వేలాది సంఖ్యలో రావడంతో జిల్లా కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. నవరాత్రోత్సవాల వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. పలు ప్రధాన మండపాల్లో పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆనునూరి బాలరాజు, గడ్డం నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు



సిరిసిల్ల కల్చరల్ : ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సీనియర్ సిటిజన్లు



ఎల్లారెడ్డిపేట : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సిరిసిల్లకల్చరల్: ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని పలువురు వక్తలు అన్నారు. సీనియర్ సిటిజన్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మార్గం విశ్వనాథం, ఉపాధ్యాయుడు వికృతి ముత్తయ్యగౌడ్‌ను, పుల్లూరి మల్లేశంను సత్కరించారు. సంఘం అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, పూర్వకౌన్సిలర్ బుర్ర నారాయణగౌడ్, పత్తిపాక పద్మ, వేణు, చేపూరి నాగరాజు హాజరయ్యారు. కార్యక్రమంలో ఏనుగుల ఎల్లయ్య, దొంత దేవదాస్, గజవాడ కైలాసం, గౌరిశెట్టి ఆనందం, విద్యాసాగర్, అంకారపు జ్ఞానోభ, లక్ష్మణ రావు, మేరుగ కిషన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

శివనగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఎన్‌సీసీ కమాండర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం నర్సయ్య, విశ్రాంత ఎన్‌సీసీ అధికారి మేజర్ మేకర్తి నారాయణ, మార్గం విశ్వనాథం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ అతిథులుగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, ఉద్యో విరమణ పొందిన, కొనసాగుతున్న సుమారు 50 మందిని ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎల్లారెడ్డిపేట: మండల విద్యాధికారి కృష్ణహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, బాల్‌రెడ్డి, బాబు, శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు నంది కిషన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శుభోదయం గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.

కాళేశ్వరంపై విష ప్రచారం మానుకోవాలి



బ్యానర్లు కడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే జిల్లాలో ప్రాజెక్టులు ఎక్కడివని, ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ నాయకులు బ్యానర్లు కట్టి వినూత్న ప్రచారం చేస్తున్నారు. ప్రధానకూడళ్లలో శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాలో నిండుతున్న ప్రాజెక్టు వివరాలు తెలిపే బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటితోనే సిరిసిల్లలో మిడ్ మానేరు, మల్కపేట ప్రాజెక్టు, అనంతారం ప్రాజెక్టులకు నీరు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై చేస్తున్న విషప్రచారాన్ని మానుకోవాలన్నారు. కార్యక్రమంలో చెవుల మల్లేశ్, మెంగని మనోహర్, స్వామి, బొప్ప శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లంబోదరుడికి ప్రత్యేక పూజలు



సిరిసిల్ల టౌన్ : వినాయక మండపం వద్ద కుంకుమపూజలు చేస్తున్న మహిళలు



తంగళ్లపల్లిలో కుంకుమ పూజలు

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో వినాయక నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో పలు మండపాల్లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, కుంకుమార్చనలు. మహాన్నదానాలు నిర్వహించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం, కొడుముంజ గ్రామాల్లోని పలు యూత్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మార్గదర్శి ఫ్రెండ్స్ క్లబ్ వినాయక మండపంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.

• బస్ డిపో ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి



సిరిసిల్లటౌన్: స్వచ్ఛ సిరిసిల్లలో అధికారుల చేతగానితనం ప్రజలను అనారోగ్యం పాలు చేసేలా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ అన్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో చెత్తకుప్పలు పేరుకుపోగా శుక్రవారం ఆప్రాంతాన్ని పరిశీలించి మాట్లాడారు. చెత్తకుప్పలతో చుట్టుపక్కల ప్రజలకు దుర్వాసనతో అనారోగ్యంబారిన పడుతున్నారన్నారు. వెంటనే బస్‌డిపో ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని కోరారు. సీపీఎం నాయకులు దేవదాసు పాల్గొన్నారు

• కొండచిలువ హతం

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్‌లో శుక్రవారం గ్రామస్తులు కొండచిలువను చంపారు. గ్రామానికి చెందిన దర్శనం కొమురయ్య తన పొలం వద్దకు వెళ్లగా కొండచిలువ కనిపించింది. గ్రామంలోకి వచ్చి కొంతమందికి సమాచారం ఇవ్వడంతో దానిని హతం చేశారు.

• నూతన కార్యవర్గం

ముస్తాబాద్: మండల రిటైర్డ్ అసోసియేషన్ యూనియన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల అధికారి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కె.గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.తుకారాంగాంధీ, కోశాధికారిగా బాలెల్లం, అసోసియేట్ అధ్యక్షుడిగా రామచంద్రం, ఉపాధ్యక్షులుగా కొండం మధుసూధన్‌రెడ్డి, లింగారావు, జాయింట్ సెక్రటరీగా పిట్ల విఠల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రభాకర్‌రావు, ప్రచార కార్యదర్శిగా వి.చంద్రం, జిల్లా కౌన్సిలర్‌గా కరెడ్ల ఎల్లారెడ్డి ఎన్నికయ్యారు.

• బతుకమ్మ తెప్పె నిర్మాణానికి భూమిపూజ

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక ఆర్‌అండ్ ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్పె నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు.

• క్యాన్సర్‌తో యువకుడు మృతి

వీర్నపల్లి: వన్‌పల్లి గ్రామానికి చెందిన జింక బాబు ప్రభాస్ (23) క్యాన్సర్‌తో శుక్రవారం మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నేళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతుండగా తల్లిదండ్రులు వైద్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

కమ్యూనిటీ భవనానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి: మండలంలోని మూడపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా మారుతాయన్నారు. మూడపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభంకానున్నాయని తెలిపారు. ఎన్గల్-మర్రిగడ్డ గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతు కోసం టెండర్లు నిర్వహిస్తామన్నారు. మూడపల్లి-హన్మాజీపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, చందుర్తి సింగిల్ విండో ఉపాధ్యక్షుడు పుల్కం మోహన్, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, నాయకులు బానాల రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మానుకొని యూరియా అందించాలి

ఎల్లారెడ్డిపేట: యూరియా కోసం తిప్పలు పడుతూ ప్రభుత్వంపై రైతులు విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తూ అక్రమంగా కేసులు పెట్టించడం అన్యాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు అన్నారు. మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన రైతు మానుక లక్ష్మణ్ యూరియా దొరకడం లేదని, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తే, సదరు రైతు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అని ఆరోపిస్తూ. కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్‌పై కేసు పెట్టారన్నారు. నాయకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లక్ష్మణ్‌ను పరామర్శించారు. విమర్శలు మాని రైతులకు సరిపడా యూరియా అందించాలన్నారు. నాయకులు నర్సింహారెడ్డి, నర్సింలు, పర్శరాములుగౌడ్, మీసం రాజం, నాగరాజు తదితరులున్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



ఇల్లంతకుంట: వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

సిరిసిల్ల/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట: సిరిసిల్ల పట్టణంతోపాటు పలు మండలాల్లో శుక్రవారం మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.

పాత పద్ధతిలోనే కమీషన్ ఇవ్వాలి

బోయినపల్లి: పాత పద్ధతిలోనే రేషన్ డీలర్లకు ఒకేసారి కమీషన్ చెల్లించాలని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల ఒకరోజు రేషన్ షాప్ బంద్‌లో పాల్గొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా రూ.5వేల గౌరవ వేతనం, క్వింటాల్‌కు రూ.300 కమీషన్ ఇవ్వాలన్నారు. మండల రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు కొప్పుల రాజు, కట్ట మధు, సుభాష్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలుగ్రామాల్లోని రేషన్ దుకాణాలను మూసివేశారు.

దాడులకు పాల్పడితే సహించం

ఎల్లారెడ్డిపేట: యూరియా కొరత ఉందని రైతుల ముసుగులో బీఆర్ఎస్ కార్యకర్తలు రైతులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడితే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు మాట్లాడారు. నాయకులు గౌస్, బండారి బాల్ రెడ్డి, వంగ గిరిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం



వేములవాడ : గుడి చెరువు కట్టపైకి భారీగా చేరుతున్న గణేశ్ విగ్రహాలు



ముస్తాబాద్‌లో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు



వేములవాడ : గంగమ్మ ఒడిలోకి చేరుకుంటున్న గణనాథుడు



కోనరావుపేట: నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు



ఇల్లంతకుంటలో కోలాటం ఆడుతున్న మహిళలు



ఎల్లారెడ్డిపేటలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు

వేములవాడ/ముస్తాబాద్/బోయినపల్లి/గంభీరావుపేట/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/ఇల్లంతకుంట/వీర్నపల్లి: : తొమ్మిది రోజులు విశేషపూజలందుకున్న గణనాథులను పలు మండలాల్లో భక్తి శ్రద్ధలతో భక్తులు నిమజ్జనం చేశారు. ముస్తాబాద్ పెద్ద చెరువు, పోతుగల్, గూడెం చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎస్సై గణేశ్ ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. బోయినపల్లి మండలకేంద్రంతో పాటు, పలు గ్రామాల్లో వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. గణనాథులను వాహనాలపై ఉంచి డప్పు చప్పుళ్లు, కోలాటాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. కోనరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో , ఎల్లారెడ్డిపేట మండపంలో గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు. గౌడ సంఘంలో నిర్వహించిన వేలంలో గంట కార్తీక్‌గౌడ్ రూ. 5,116 లకు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రాహుల్‌రెడ్డిల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలకేంద్రాలతో పాటు పలుగ్రామాల్లో గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు.

వేములవాడలో రెండోరోజూ..

వేములవాడలో గణేశ్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా రెండు రోజులు జరిగింది. శుక్రవారం వేకువజాము నుంచి పెద్దఎత్తున వినాయక విగ్రహాలు రాజన్నగుడి చెరువు కట్టపైకి చేరుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేనేజర్ సంపత్‌రెడ్డి, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, టౌన్ సీఐ వీరప్రసాద్, ఎస్సై అంజయ్య, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



గంభీరావుపేట: మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



వేములవాడరూరల్ : క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

సిరిసిల్లటౌన్: ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ రేట్ల తగ్గింపు చారిత్రక నిర్ణయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం ప్రధాని మోదీ చిత్రపటానికి సిరిసిల్ల అంబేద్కర్‌చౌరస్తాలో క్షీరాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో (బియ్యం, నూనె, సబ్బు, దుస్తులు) చవకగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రవీందర్, బీజేపీ జిల్లా నాయకులు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నందికమాన్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

వేములవాడరూరల్: వేములవాడరూరల్ మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల బీజేపీ నాయకులు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ముస్తాబాద్: ప్రజలపై జీఎస్టీ భారాన్ని తగ్గించడాన్ని హర్షిస్తూ ముస్తాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. నాయకులు తదితరులున్నారు.

చందుర్తి: చందుర్తి మండలకేంద్రంలో మోదీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు విజేందర్ మాట్లాడారు.

తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

బోయినపల్లి: బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు పరశురామ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ నాయకులు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా చంద్రం

ఎల్లారెడ్డిపేట: మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా రాచర్లగొల్లపల్లికి చెందిన అందే చంద్రం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వివిధ గ్రామాల డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రంను మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, కొండ ఆంజనేయులుగౌడ్, జబ్బర్, పాటి దేవయ్యలు ఘనంగా సన్మానించారు.

రైతుల ఆగ్రహం

వీర్నపల్లి: మండలకేంద్రంలో రెండురోజుల క్రితం 330 యూరియా బస్తాలు రాగా రైతులు క్యూలో నిల్చున్నారు. ఒకే యూరియా బస్తా ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాము లును రైతులు నిలదీశారు.